రాగం :

తాళం :

రచన : డా॥ చిల్లర భవానీదేవి

సంగీతం :

గానం :

# 92. మరలింపుము మా మనసులు సాయి

ప॥ మరలింపుము మా మనసులు సాయి

సద్గురు పదముల ధ్యానముగా

నన్నిక వీడకు నా పాలి దైవమా

సాయీ... సాయీ... షిర్డీసాయీ ॥మరలిం॥

చ॥1 విషయ పంకమున తవిలిన హృదయం - వీడ కున్నది లౌకిక దృష్టి

దివ్యకిరణములు దయతో నింపగ - శరణువేడితి సాయీ! సాయీ! ॥మరలిం॥

చ॥2 సాధన జపములు సర్వసంపదలు - నీ వారల కవి నిత్యజీవములు

సర్వమతముల సారము నీవే - మదిని మార్చుము బంగారంగా

శరణువేడితి సాయీ! సాయీ! ॥మరలిం॥

చ॥3 నిత్య సత్యములు నీ బోధనలు - సుకరము మాకవి ఎల్లవేళల

మానవసేవ మధుర మంత్రము - దీక్ష నిచ్చిన మహితాత్మా

శరణు వేడితి సాయీ! సాయీ! ॥మరలిం॥